https://vijayamdaily.com

# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / ఏప్రిల్12 / 2023

https://vijayamdaily.com






# జూలు విదిల్చిన కోరం..!

- సవాల్‌కు ప్రతి సవాల్
- అక్రమాస్తులపై బహిరంగ చర్చకు సిద్ధమా..?
- నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అవినీతికి పాల్పడితే నిరూపించు
- మీరు పదవులు ఉన్నప్పుడు ఎన్ని ఆస్తులు కూడా కొట్టారు నిరూపిస్తా..?
- అసైన్డ్ భూమిలో హరిప్రియ ఫౌండేషన్ ఎలా కడతారు..?
- ప్రభుత్వ భూమిపై మీ పెత్తనం ఏంటి
- ఆర్ అండ్ ఆర్ కాలనీలో అక్రమ భవన నిర్మించింది నిజం కాదా..?
- దమ్ముంటే బయటికి రా పాత్రికేలా సమక్షంలో నిరూపిస్తా
- నా హయంలో సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన జరిగితే మీ హయాంలో ఆశలు అడియాశలు అయ్యాయి
- శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు
- దమ్ముంటే నాపై పోటీ చేసి గెలవండి
- నా వెంట నియోజవర్గ వ్యాప్తంగా సర్పంచు లు ఎంపీటీసీలు పెద్ద ఎత్తున టచ్ లో ఉన్నారు
- మా నాయకుడు ఆదేశాల మేరకు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం
- బిఆర్ఎస్‌లో నీతి నిజాయితీ లేదు గెలిచిన వారిని కొనుగోలు చేయడమే ఆ పార్టీ ఎజెండా
- కాంగ్రెస్ నుంచి గెలిచి పార్టీ మారని ప్రమాణం చేసిన గుర్తుందా
- నేను బేస్రత్ గా అభివృద్ధి కోసం వెళ్లే
- జడ్పీ చైర్మన్ ఎవరు బిక్ష కాదు
- విలేకరుల సమావేశంలో కోరం ఫైర్

3లో..

(ఇల్లెందు-విజయం న్యూస్)

కోరం కనకయ్య గరం గరం లాడారు. ఎన్నడూ లేని విధంగా ఇరుచుకుపడ్డారు. సింహాల జూలు విధించారు. మంగళవారం ఇల్లందు కోరం కనకయ్య కార్యాలయం విలేకరుల సమావేశం జరిగింది.

# పొంగులేటిపై నామ ఫైర్

## పొంగులేటి..! చరిత్ర తెలుసుకొని మాట్లాడు..?

- బీఆర్ఎస్ పై వ్యాఖ్యలు పొంగులేటి అహంకారానికి, అహంభావానికి పరాకాష్ట
- పార్టీలోకి పిలిచి పీట వేస్తే మీరు చేసిందేమిటీ..?
- పార్టీ ద్వారా లబ్ది పొంది సీఎం కేసీఆర్, కేటీఆర్ ను విమర్శిస్తే సహించేది లేదు
- కేసీఆర్ ప్రాణాలు ఒడ్డి తెలంగాణా సాధించారు
- పార్లమెంట్‌లో తెలంగాణా బిల్లుపై మొదటి ఓటు నాదే
- పార్టీ పై అవాకులు, చవాకులు కరెక్ట్ కాదు.. పద్ధతి మార్చుకో
- జిల్లాలో 10కి 10 సీట్లు గెలిచి తీరుతాం
- ప్రజాస్వామ్యంపై పొంగులేటి కి నమ్మకం లేదు
- అందుకే అహంకారం తో మాట్లాడుతున్నారు
- ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు
- సత్తుపల్లి ఆత్మీయ సమావేశంలో పొంగులేటిపై ఘాటుగా స్పందించి...మండిపడ్డ బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ

3లో..



(సత్తుపల్లి -విజయం న్యూస్)

మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపారు.. ప్రజలకు పాదాభివందనం చేస్తున్నా అని సత్తుపల్లిలో మంగళవారం జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో పొంగులేటిపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పార్టీపై ఆయన వ్యాఖ్యల పట్ల ఘాటుగా స్పందించారు.



3లో..

# అజయన్నా.. సాధించారుగా..

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఖమ్మం జిల్లా మెడికల్ హబ్‌గా మారనుంది. ఇప్పటికే విద్యా హబ్‌గా ఉన్న జిల్లా ఈ రెండింటి అనుసంధానంతో మరింతగా అభివృద్ధి బాట పట్టనుంది. ఖమ్మంలో రకరకాల ఫెసిలిటీస్ తో వందలాది ప్రైవేట్ ఆస్పత్రులు ఉండగా, మమత మెడికల్ కాలేజీ కూడా నడుస్తోంది. ఖమ్మం జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న మంత్రి పువ్వాడ

## పొంగులేటి

# ఓ అపరిచితుడు

- డబ్బు అహంకారంతో పొంగిపోతూన్నాడు
- పొంగులేటి సవాల్ కు మేం సిద్ధం
- ఎవరు పారిపోతారో తెల్చుకుందాం
- రావణాసురుడు అని తెలిసి ఎందుకు ఉన్నారో...
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ సమాధి చేయడం ఖాయం
- ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్..
- నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బజాజ్ చేతక్ మీద తిరిగేటోడివి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..
- విలేకరుల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఫైర్

4లో..



3లో..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంసిద్ధం కావాలి

## అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

(ఖమ్మం ప్రతినిది-విజయంన్యూస్)

2022-23 యాసంగి (రబీ) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముందస్తు ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓసి సమావేశ మందిరంలో రబీ ధాన్యం సేకరణ సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ పౌర సరఫరాలు, మార్కెటింగ్,

# కార్యకర్తలే బలం.. బలగం..

- దేశానికే దిక్సూచి సీఎం కేసీఆర్
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- సంక్షేమం అభివృద్ధి పై చర్చ జరగాలి
- పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- మూడోసారి బిఆర్ఎస్ పార్టీదే అధికారం
- పినపాక మండలం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**మణుగూరు ఏప్రిల్ 11( విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రాళ్ల వాగు వద్ద పినపాక మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మొదటి విడత 12 గ్రామపంచాయతీల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగాకాంతారావుహాజరయ్యారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమం చేశారు, కళాకారు ఆటపాటలు కార్యకర్తలతో నూతనత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై గ్రామ గ్రామాన చర్చ జరగాలని ఆయన అన్నారు, పార్టీ అనుబంధ గ్రామ కమిటీలు పటిష్టతకు అంకితభావంతో పనిచేయాలని కోరారు, రాష్ట్రంలో 12 లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.1,00,116 ఆర్థిక సాయం చేసి పేదలను ఆదుకున్నామన్నారు, 66 లక్షల రైతు కుటుంబాలకు రూ.17 వేల కోట్లను రైతుబంధు ద్వారా వారి అకౌంట్లో జమ చేశామని గుర్తు చేశారు, కార్యకర్తలు పార్టీకి పట్టుగొమ్మలని గ్రామాలలో సైనికుల పనిచేయాలని ఆయన అన్నారు, 9 ఏండ్ల పాలనలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని సూచించారు, లబ్ధిదారులతో ప్రతీ కార్యకర్త మాట్లాడాలన్నారు, పేదల అభ్యున్నత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు, సొంత జాగా ఉన్న వారికి త్వరలోనే ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇస్తుంది అన్నారు, నియోజకవర్గానికి 3,000 ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీ చేయనుంది అన్నారు, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు, బిజెపి పాలిత రాష్ట్రాలలో కంటే తెలంగాణ అన్ని రంగాలలో ముందు వరుసలో నిలుస్తుంది అని పేర్కొన్నారు, సాగు రంగానికి లక్షల కోట్లు ఖర్చుపెట్టి రైతన్నకి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు, ఈ పరిస్థితులలో దేశ ప్రజలు టీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు, కార్యకర్తలకు కష్టం వస్తే తనను సంప్రదించవలెను సూచించారు, కార్యకర్తలు నాయకులు రెట్టింపు ఉత్సవంతో పనిచేయాలని సూచించారు, ఇంటింటా సంక్షేమ పథకాలు మిషన్ భగీరథ నీరు అందుతుంది అన్నారు, పల్లెలు పట్టణాలలో ఎంతో మార్పు వచ్చింది అన్నారు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని పేర్కొన్నారు, అందుకే యావత్ దేశ ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు, మూడోసారి ముచ్చటగ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండలం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువజన నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బాలసానికి మండల పార్టీ అభినందనలు..

**ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 11 (విజయ న్యూస్):**

ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణను భారాస పార్టీ భద్రాచలం ఇన్చార్జిగా నియమించడంతో వెంకటాపురం మండల పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం ఉత్తర్వులు జారీచేసినట్లు, కష్టించే వారికే పట్టం కట్టారని మండల పార్టీ హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో ఎల్లప్పుడూ పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మండల అధ్యక్షుడు గంప రాంబాబు తెలిపారు.





## భారత ప్రథమ సామాజిక తత్వవేత్త పూలే



### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
### జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

భారత ప్రథమ సామాజికతత్వ వేత్త లిజ్యోతిరావు పూలే అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కొనియాడారు. మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతిని మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారులి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని అన్నారు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడని, కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు పూలే గా మార్పు చెందిందని తెలిపారు. జోతిరావ్‌కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించిందని, 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడని అన్నారు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునేవాడని అన్నారు.జోతిరావ్‌కు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారని అన్నారు. లిఅనంతరం గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించినారులి వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గారు అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని తెలిపారు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు,జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మీనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా %ూజ% సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, లకావత్ సైదులు నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ జహీర్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి, గడ్డికొప్పుల ఆనందారావు, ఇబ్రహీం, కొట్టెముక్కల నాగేశ్వరావు, గాదర్ బాబు, నల్లమోతు రవి, కందుకూరి వెంకటనారాయణ, చింతల ఉపేందర్, అమరనేని బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇలవేల్పుల రక్షణ యువతరం బాధ్యత..

### తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్

**ములుగు/తాడ్వాయి/ఏప్రిల్ 11(విజయ న్యూస్):**

అంతరించి పోతున్న ఆదిమ తెగల సంస్కృతి, సాంప్రదాయాలను రక్షించడం నేటి ఆదివాసి యువతరం బాధ్యతని తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ అన్నారు. తాడ్వాయి మండలంలోని అన్నారం పట్టి, భూపతిపూర్ గ్రామాలలో నేటి నుండి శనివారం వరకు జరగబోయే పెరంబోయిన (6వ గట్టు) వంశీయుల శ్రీ కారుకొండ సదలమ్మ జాతరను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని మంగళవారం పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు. రజాకార్ల చేతిలో ధ్వంసమైన అన్నారం గడి రాజ్య పూర్వ వైభవాన్ని పునరుద్ధరించే విధంగా యువత పాత్ర పోషించాలన్నారు. శిథిలమైన గడి కోట ఆధారాలే చరిత్రకి మూలం అన్నారు. మైపతి, కుడుముల, దన్నూరి,అన్నారం, కోఫిపే,ఆత్రం వంశీయులే ప్రతికలు అన్నారు. పూర్వం మహారాష్ట్ర, ఛత్తీష్ గడ్ రాష్ట్రాలకు వేల్పు పడిగలు నడిచి ప్రయాణించేవని నెమరువేశారు. ఆదివాసి సంస్కృతి రక్షణలో భాగంగానే వేల్పుల చరిత్రను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. జాతర పూర్తి నిష్టతో,ఆచరానికి అనుగుణంగా జరుగుతుందన్నారు. జాతరలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు బడే రాంబాబు, ఉపాధ్యక్షులు బచ్చలి వెంకటేష్,దన్నూరి పోతురాజు, పూజారులు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో బిజేపిని అడ్డుకుందాం..



**ములుగు/నూగురు వెంకటాపురం/ఏప్రిల్ 11(విజయం న్యూస్):**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజేపి పార్టీనీ ఏజెన్సీ ప్రాంతంలోకి రానివ్వకుండా అడ్డుకుందామని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కట్ల నర్సింహాచారి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములన్నింటికి హక్కు పత్రాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను నిజం చేయాలన్నారు. భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ కారం పుల్లయ్య, మండల ఇంచార్జీ బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా నాయకులు వంక రాములు, గ్యానం వాసు,కంటెం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిపై నామ ఫైర్

**మొదటి పేజీ తరువాయి..**

ఆహంభావంతో పొంగులేటి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరినీ కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనని బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను అగౌర్వ పర్చేవిధంగా మాట్లాడం పొంగులేటిలోని ఆహంభావానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవర్ని గెలిపించాలో ప్రజలు తీర్పు ఇస్తారని, కానీ పొంగులేటి ప్రజల్ని కూడా భేఖాతరు చేస్తూ అప్రజాస్వామికంగా మాట్లాడడం ఆయన ఆహంభావ స్వభావానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. పొంగులేటి అలా మాట్లాడడం కరెక్ట్ కాదు.... ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే పొంగులేటికి తగిన తీర్పు ఇస్తారని అన్నారు. ఎవరు ఎన్ని విధాలుగా మాట్లాడినా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుని తీరుతుందని నామ స్పష్టం చేశారు.పార్టీ ద్వారా లబ్ది పొంది కేసీఆర్, కేటీఆర్ లను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఏ తప్పు చేసి కేసీఆర్ గారి కాళ్ళ మీద పడ్డారో ఆయనకే తెలియాలని నామ అన్నారు.ఎన్నికల ప్రజా క్షేత్రంలోనే ఎవరి సత్తా ఏమిటో ప్రజలే తెలుస్తారని నామ తెలిపారు.పొంగులేటి కి పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చింది.. కానీ అన్నింటినీ ఆయన చేజార్చుకున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే...వారిని కూడా పొంగులేటి ఖాతరు చేయకపోవడం ఆయనలోని దుందుకుడు స్వభావానికి, అహంహకారానికి మచ్చుతునకని నామ అన్నారు.పార్లమెంట్ లో తెలంగాణా బిల్లుపై మొదటి ఓటు నాదేనని నామ గుర్తు చేశారు.పొంగులేటి ....చరిత్ర తెలుసుకుని మాట్లాడా ల్సిందిగా నామ సూచించారు. ఎవరు అవకాశవాదో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలుసని, చరిత్ర, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని నామ అన్నారు. 14 ఏళ్ళు ప్రాణాలకు ఒడ్డి..ఉవ్వెత్తున ఉద్యమించి తెలంగాణా సాధించిన సీఎం కేసీఆర్ పై అవాకులు, చవాకులు పేలితే సహించేది లేదని నామ నాగేశ్వరరావు అన్నారు.తెలంగాణా రాకముందు ఎట్లుండే.... ఇప్పుడెలా ఉందో అందరికీ తెలిసిందేనని, ఇంతటి అభివృద్ధి కి కారణమైన కేసీఆర్ పై అబాండాలు వేస్తే తెలంగాణ సమాజం ఊరుకోదన్నారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని సీట్లు బీఆర్ఎస్ కైవశం చేసుకుంటుందని అన్నారు. పార్టీలోకి పిలిచి పీట వేస్తే నీవు చేసిందేమిటని పొంగులేటి ని ప్రశ్నించారు. పార్టీలో ఉంటూనే పార్టీ అభ్యర్థులను ఓడగొట్టిన చరిత్ర నీదని నామ ఘాటుగా స్పందించారు. తన దగ్గరున్న ఆధారాలు, నీపై వచ్చిన ఫిర్యాదులు ఆధారంగానే సీఎం కేసీఆర్ టిక్కెట్ ఇవ్వకుండా పక్కన బెట్టారని అన్నారు.సీఎం కేసీఆర్ ఆశీర్వాదం, ప్రజల దీవెనలు వల్ల తాను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచి పార్లమెంట్ కు పోయానని ,ప్రజలందరికీ తాను పాదాభివందనం చేస్తున్నట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడకూడదు.. డబ్బు.. పదవులు, అధికారం శాశ్వతం కాదని నామ నాగేశ్వరరావు గుర్తు చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఇంకా పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,కొత్తూరు ఉమామహేశ్వరరావు, కూసంపూడి రామారావు, హైమావతి,రఫీ ,వాసు, తోట సుజలారాణి, సంజీవ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరావు, బొంతు రమేష్ , టెలికం సలహా మండలి సభ్యులు ఉప్పునూతల నాగేశ్వరరావు, వివిధ యూనియన్ల నాయకులు, అన్ని వార్డుల కౌన్సిలర్లు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, భార్గవ్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూలో ఇదిల్చిన కోరం!

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే దంపతులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అవినీతికి అక్రమాలకు భూ కబ్జాలకు పాడుపడలేదని పేర్కొన్నారు. మీరు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి మీ ఆస్తులు ఇంత వేగంతో ఎలా పెరిగాయని సూటిగా ప్రశ్నించారు. మూడు కోట్లతో భవంతి ,హరిప్రియ ఫౌండేషన్, ఆర్ అండ్ ఆర్ కాలనీలో అక్రమ భవన నిర్మాణం ఎలా సాధ్యమైందని అన్నారు. అక్రమ నిర్మాణాలపై బహిరంగ చర్చికి సిద్ధమని ప్రకటించారు. పాత్రికేయుల సమక్షంలో అక్రమాస్తుల దగ్గరికి వెళ్లి పరిశీలిద్దాం అన్నారు. నా కుటుంబ సభ్యులు నాకు ఎటువంటి అక్రమస్తు కే ఓసి లో మీరు చేస్తున్న అక్రమాలు ఏంటో ప్రజలందరికీ తెలుసు అన్నారు .ట్రాన్స్పోర్ట్ పేరుతో ఒక్కొక్క వెహికిల్ కి 1500 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రోజుకు సుమారు 30 వేల రూపాయల ఆదాయం లభించడం లేదనేది నిరూపిస్తారా అన్నారు. నా హయంలో సీతారాం ప్రాజెక్టు కి అంకురార్పణం జరిగిందని మీ హయాంలో ఆశలని అడియాసయ్యాయని అన్నారు. నిజానికి ఎమ్మెల్యేగా ఉండి అధికార పార్టీలో ఉండి సీతారామ ప్రాజెక్టు ఇల్లందు తీసారావపోవడం దౌర్భాగ్యం అన్నారు. మీరు నన్ను శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి అని ప్రశ్నించారు. జూపల్లి ఐదు సార్లు ఎమ్మెల్యే గెలిచాడు .రెండుసార్లు మంత్రిగా చేశాడు. ఆయనపై కామెంట్లు దమ్ముంటే ఈసారి నాపై ఇక్కడ గెలువు నీవు గాని నీ భర్త గాని నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నా కుటుంబ సభ్యులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వలేదు, కానీ ఈ విషయం ప్రజానీకానికి అందరికీ తెలుసు నేను జూపల్లి ఉద్యమం టైం లో మూడు సంవత్సరాలు ముందే మినిస్టర్ గా రాజీనామా చేశారు. అంత దమ్ము మీకుందా ఆరు నెలల ముందు చేయండి. ఆయన మీ విమర్శించేది ఒక తెలంగాణ పార్టీని చేసిన శ్రీనివాస్ రెడ్డికి టిఆర్ఎస్ తీవ్ర అన్యాయం చేసింది. అందుకే నిలబడ్డ. టిఆర్ఎస్ లో నీతి నిజాయితీ లేదు ఎవరు గెలిస్తే వారిని కొనుగోలు చేయడమే ఆ పార్టీ సిద్ధాంతం ఎజెండా. త్వరలో టిఆర్ఎస్కు రాజీనామా చేస్తా. నాతో పాటు సర్పంచ్లు ఎంపీటీసీలు పెద్ద ఎత్తున ఉన్నారు. కీలక నాయకులు టచ్ లో ఉన్నారు. ఇప్పటివరకు బిఆర్ఎస్ లో ఉన్న కాబట్టి నోరు ఇప్పలేదు. ఇకపై నా కార్యకర్తలు ,అనుచరుల జోలికి వస్తే ఖబర్దార్ అంటే హెచ్చరించారు. మేము కూడా గ్రామాల్లో తిరగనివ్వమని సుస్పష్టం చేశారు.

# అజయన్నా.. సాధించారుగా..

**మొదటి పేజీ తరువాయి..**

అజయ్ కుమార్ ఆశయం, ప్రజల కోసం ఆయన చేసే ఆలోచనలో మరో ముందడుగు పడింది. నగరంలో స్థాపించే ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. ప్రతిపాదించిన మేరకు రూ.166 కోట్ల నిధులను మంత్రి పువ్వాడలి చొరవతో ప్రభుత్వం కేటాయించగా, 100 ఎంబీబీఎస్ సీట్లకు అనుమతులను ఇచ్చింది. లికొంతకాలంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఉండాలంటూ సీఎం కేసీఆర్ తోపాటు మంత్రి కేటీఆర్ కు విన్నవిస్తూ వస్తున్నారు. మంత్రి అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందిలి. అంతేకాదు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి కూడా అప్ గ్రేడ్ చేయనుంది. ఈ మేరకు నగరంలోని పాత కలెక్టరేట్ స్థలం, ఆర్ అండ్ బీ స్థలంతోపాటు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద గల స్థలంతో కలిపి మొత్తం 30 ఎకరాల భూమిని మెడికల్ కాలేజీకి బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**అన్నింటికీ అనుకూలం..**

ఖమ్మంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అన్ని అనుకూలంగానే ఉన్నాయి. స్థలం విషయంలో కలెక్టరేట్, ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్అండ్ బీ, టీఎస్ ఎంఐడీ, డీఎంహెచ్ఓ ఆఫీస్ ప్రాంగణాలు మెడికల్ కాలేజీకి ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. కలెక్టరేట్ పక్కన గల జెడ్పీ స్థలం కూడా ఇస్తే ఇంకా సువిశాల మెడికల్ కాలేజీ ప్రాంగణం ఏర్పాటు చేసుకోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక విభాగాల వారీగా చూస్తే కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, గైనకాలజీ, ఆర్థో, సైకియాట్రి, ట్రామా, మాతాశిశు ఇలా అన్ని విభాగాలూ ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రుల్లో నడుస్తున్న విభాగాలు.

**పువ్వాడ పట్టుదలతోనే..**

ఖమ్మం ప్రగతి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సారథ్యంలో నిరంతరం కొనసాగుతూనే ఉంది. ప్రజల కోసం ఆయన చేసే ఆలోచనలో మరో ముందడుగు పడింది. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకుసాగిపోతున్నారు. మెడికల్ కాలేజీ మంజూరు, అనుమతుల సాధనలో సైతం అదే దూకుడు ప్రదర్శించారు. ఇప్పటికే విద్యా హబ్ గా ఉన్న జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుతో ఇంకా ప్రగతి పథంలో దూసుకుపోనుంది. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో మంత్రి అజయ్ చేస్తున్న కృషి ఫలితంగా ఖమ్మం ప్రజల దశాబ్దాల కల నెరవేరనుంది. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లా మరింతగా అభివృద్ధిలో దూసుకుపోనున్న నేపథ్యంలో కాలేజీ మంజూరు పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అభివృద్ధికి తాను అడిగిన వెంటనే ఏవైనా మంజూరు చేస్తూ తోడ్పడుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. లిప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ఎంతగానో కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కు ప్రశంసలు కురిపిస్తున్నారు జిల్లా ప్రజలు.

**వైద్య, ఆరోగ్య విభాగంలో అజయ్ ఆధ్వర్యంలో జరిగిన కృషి..**

జిల్లా ప్రధాన ఆసుపత్రిలో న్యూరోలాజీ, నెఫ్రోలోజీ, యూరాలజీ, కార్డియాలజీ సూపర్ స్పెషలిటీ సేవలను ఏర్పాటు మంత్రి అజయ్ ఆధ్వర్యంలోనే జరిగింది. న్యూరోలాజీ, నెఫ్రోలోజీ, కార్డియాలజీ ఐసీయూ ఏర్పాటు చేశారు. క్యాత్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా గుండె జబ్బు గల రోగులకు సుమారు 92 స్టంట్లు చేయడం విశేషం. క్యాన్సర్ రోగుల ఉపశమనార్ధం చికిత్సలయ విభాగము ఏర్పాటు జరిగింది. నూతనంగా సీటీ స్కాన్ యంత్రాన్ని నెలకొల్పారు. మాతా శిశు సంరక్షణ విభాగమునకు ఆక్సిజన్ పైప్ లైన్ సౌకర్యం కల్పించారు. వివిధ రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు టీ-హబ్ ఏర్పాటు చేశారు. హడ్కో నిధులు రూ.32 లక్షలతో వెంటిలేటర్, ఐసీయూ సదుపాయం గల ఒక అంబులెన్సును సమకూర్చారు. కరోనా సమయంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు వైరాలజీ ల్యాబ్, ఆర్టీపీసీఆర్ మిషన్లను స్థాపించారు. కరోనా రోగులకు, ఇతర వార్డులకు ఆక్సిజన్ సరఫరా చేసేందుకు లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకును ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ జనరేటర్ ప్లాంట్ ఏర్పాటు సైతం జరిగింది. కొవిడ్ వార్డులో 350 బెడ్స్ కు పైప్ లైన్ ద్వారా రోగులకు ఆక్సిజన్ సరఫరా చేసే సౌకర్యము ఏర్పాటు చేశారు.

**మెడికల్ కాలేజీ ఏర్పాటుతో మరో ముందడుగు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న నా ఆలోచనకు మరో ముందుడుగు పడింది. ప్రభుత్వం రూ. 166 కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేసింది. ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ప్రభుత్వ సహకారంతో ఆస్పత్రిని ఎంతో అభివృద్ధి చేశాను. మంత్రి అయ్యాక దాదాపు అన్ని ఫెసిలిటీస్ వచ్చాయి. ఇక్కడ లేని వైద్యం అంటూ లేదు. మాతా శిశు సంక్షేమం నుంచి హృద్రోగ వ్యాధులకు కూడా ట్రీట్ మెంట్ అందుతుంది. ల్యాబ్ సౌకర్యాలు పెంచాం. దాదాపు 700 బెడ్లు ఉన్నాయి. ఆక్సిజన్ జనరేట్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. ఇప్పటికిప్పుడు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసుకోవడానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు ఖమ్మంలో మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే విద్యా హబ్ గా పేరుగాంచిన ఖమ్మం.. ఇప్పుడు మెడికల్ హబ్ గా ప్రాచుర్యం పొందుతుంది. కాలేజీ ఏర్పాటుతో మరింత పేరు తెచ్చుకుంటుంది. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద భూమితో పాటు, పాత కలెక్టరేట్, ఆర్అండ్ బీ స్థలాలను బదలాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఖమ్మం అభివృద్ధికి ఎల్లవేళలా సహాయసహకారాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ కు, మంత్రి కేటీఆర్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంసిద్ధం కావాలి

**మొదటి పేజీ తరువాయి..**

గ్రామీణాభివృద్ధి, సహకార, రవాణా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దిగుబడి అంచనాల మేరకు కొనుగోలుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, షామియానాలు, త్రాగునీరు గన్నీబ్యాగులు, టార్పాలిన్లు, తూకపు మిషన్లు, డేటా ఎంట్రీ ట్యాబ్లు, తేమ పరీక్ష, తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచాలన్నారు. ట్రాన్స్పోర్ట్కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో రబీ ధాన్యం సేకరణకు గాను 230 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పి.ఏ.సి.ఎస్ ద్వారా 150, ఐ.కె.పి 48, డి.సి.ఎం.ఎస్ 28, మార్కెటింగ్ శాఖ ద్వారా 4 కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నట్లు ఆయన అన్నారు. 58 లక్షల 39 వేల 37 అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా గ్రామీణాభివృది అధికారి విద్యాచందన, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సివిల్ సప్లైస్ మేనేజర్ సోములు, జిల్లా సహకార శాఖ అధికారి విజయకుమారి, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మా రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# హర్షవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం నగర అధ్యక్షులు టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



గరళాన్ని గొంతున ఉంచుకున్న
మరణాన్ని గుండెలో దాచుకున్న ఓ
హర్షా.....!
నీ ధైర్యాన్ని ఎంతని పొగడను....?
ముందే తెలిసిన ప్రశ్నా పత్రాన్ని
ఆన్సర్ షీట్ పై ఆత్రంగా
నింపేసినట్టుగా
నిన్ను చూస్తుంటే నాకు
మౌసల పర్వాన ముగిసిన ద్వాపరకాల
కృష్ణుడు గుర్తొస్తున్నాడు
తరుముకొచ్చే కాలానికి
ముందే పనులు చక్కదిద్దాలి కదా....!

నీ జననం పరితృప్తే కావొచ్చు
కాని నీ మరణం కూడా
మహోదయం
అందరికీ ఆదర్శనీయం
ఎవరిక్కడ శాశ్వతం....?
కోట్లకు పడగలెత్తిన వాడైనా కాటికి
పోవాల్సిందే
భూముల వ్యాపారం చేసేవాడైనా
ఆ భూమిలో శాశ్వత నిద్ర పోవాల్సిందే

ఇంటికి వచ్చిన అతిథిలా
మృత్యువును ఆహ్వానించి
రోజూ పలకరించడం
మధుమాస గానం చేయడం
నీకు మాత్రమే సాధ్యం
చావును చంకనేసుకొని
దర్జాగా ఊరంతా ఊరేగావంటే
నువ్వసలు మనిషివేనా....?
మహర్షివి కాక.....!

మృత్యు దేవతంటే నీకెంతటి
గౌరవం..?
రానని వాదులాడకుండా
గడువు పెట్టిన కాలానికి
బదులేమీ చెప్పకుండా
చిరునవ్వులతో శవపేటికను
అలంకరించుకొని క్రొత్త పెళ్ళి
కొడుకులా
అందులో వచ్చిన పరదేశీ
నాకు చెప్పటానికి
ధైర్యం చాలడం లేదు

చావు పుట్టుకులను ఒకే రీతిగా
ప్రేమించిన మహా జ్ఞానీ
హర్షవర్ధన్..
వెయ్యేళ్ళూ వర్ధిల్లు....!!



హర్షవర్ధన్ కుటుంబాన్ని పరామర్శించి వాళ్ల కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని మహమ్మద్ జావిద్ చెప్పారు ....!ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలిదు వెంకటేశ్వర్లు, లాకావాత్ సైదులు, పల్లెబోయిన భారతి చంద్రం, సిటీ సేవాదల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, కొంటేముక్కల నాగేశ్వరరావు, షేక్ జాహిర్,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, ఇబ్రహీం తది తరులు పాల్గొన్నారు..

# వైరాలో ఎంపీలకు ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాములు నాయక్

(ఖమ్మం ప్రతినిధి/వైరా-,విజయం న్యూస్)



ఖమ్మం జిల్లా వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బండి పార్థసారథి రెడ్డి,లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావులకు ఆత్మీయ స్వాగతం పలికారు.సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనేందుకు గాను ఖమ్మం నుంచి బయలుదేరిన ఎంపీలు నాయక్ ఆహ్వానం మేరకు వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొద్దిసేపు ఆగారు.ఎమ్మెల్యే నాయక్ ఎంపీలకు పుష్పగుచ్ఛమిచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీలు వద్దిరాజు,బండి,నామాలు మహనీయులు పూలే చిత్ర పటానికి పూలు జల్లి ఆయన దివ్య స్మృతికి ఘన నివాళులర్పించారు.ఎంపీల గౌరవార్థం ఎమ్మెల్యే తేనీటి విందునిచ్చారు.

# కార్పొరేట్ బానిసత్వమే బీజేపీ లక్ష్యం

- ఆధిపత్య భావజాలం ముందుకొస్తోంది..
- మతమౌఢ్య, భావజాలాన్ని, తిరస్కరించిన పూలే
- కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు
- జ్యోతిరావు 197వ జయంతి సభలో సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, బాగం




ఖమ్మం, ఏప్రిల్ 11(విజయం న్యూస్)

కార్పొరేట్ బానిసత్వమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పాలన సాగుతుందని సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బాగం హేమంతరావు ఆరోపించారు. ఆధిపత్య భావజాలం ముందుకు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మను ధర్మానికి, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. పూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక మంచికంటి మీటింగ్ హాల్లో సిపిఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగించారు. సామాజిక సంస్కరణల నాందికర్త, మానవతావాది జ్యోతిరావు పూలే సిద్ధాంతం స్ఫూర్తిదాయకం అన్నారు. భారతదేశానికి ఉన్న ఆణి ముత్యాల్లో జ్యోతిరావు పూలే ఒకరని పేర్కొన్నారు. దేశంలో కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆయన పోరాటం చేశారన్నారు. మను ధర్మానికి, బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆయన పోరాడారని తెలిపారు. మనువాద గులాం గిరీని రద్దు చేయడానికి ఆధునిక భారతదేశ చరిత్రలో పోరాడిన తొట్ట తొలి వ్యక్తి పూలే అని చెప్పారు. కులాధిపత్యాన్ని నిర్మూలించడానికి పోరాటం కొనసాగించాలని ప్రతినబూనాడన్నారు. శూద్రులు, అతిశూద్రుల పై అగ్రవర్ణాలవారు కొనసాగిస్తున్న దురాగతాలను నిరోధించడానికి పూలే 1873 సెప్టెంబరు 24న 'సత్య శోధక్ సమాజ్ ను స్థాపించాడని చెప్పారు. మెజారిటీగా ఉన్న నిమ్నవర్గాల ప్రజలను కులదోపిడీ నుంచి విముక్తి చేయడంతోపాటు రైతులు, కూలీలను తమ హక్కుల కోసం సంఘటితపరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని తెలిపారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని కృత్రిమ కుల వ్యవస్థను సృష్టించి, దేశంలోని మెజారిటీ వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా అణచివేసిన స్వార్థపర వర్గాల దోపిడీని జీవితాంతం వ్యతిరేకించి పోరాడిన మహానుభావుడు పూలే అన్నారు. ఆయన నడిపిన పోరాటాల స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ దేశపు వెనుకబాటుతనానికి ప్రధాన కారణమైన కులవ్యవస్థ నికృష్ట స్వభావం గురించి చాటిచెప్పాడని తెలిపారు. మహిళా జనోఉద్ధరణ కోసం పాటుపడిన మహనీయుడు పూలే అని తెలిపారు. మహిళా చైతన్యం కోసం ఆయన భార్య సావిత్రిబాయి పూలే చేత దేశంలోనే మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పాడని చెప్పారు. ఏ మూఢనమ్మకాలు, ఏ మతమౌఢ్యం పైనైతే జ్యోతిరావు పూలే పోరాడారో, తిరిగి వాటిని ఆచరణలోకి తెచ్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం పేరుతో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా బిజెపి, దాని అనుబంధ సంస్థలు ర్యాలీలు నిర్వహిస్తూ చర్చిలు, మసీదులపై దాడులకు పాల్పడుతున్నాయని వాపోయారు. బ్రాహ్మణ ఆధిపత్య బావజాలంపై పూలే వంటి వారు పోరాడితే, నేడు మరో రూపంలో ఆధిపత్య ధోరణి ముందుకు వస్తోందని హెచ్చరించారు. సామాజిక కోణంలోనే కాకుండా ఆర్థిక, మతపరమైన దాడులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. వీటన్నింటి నుంచి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యవాదులపై ఉందన్నారు. సీపీఐ జిల్లా నాయకులు శింగు నరసింహారావు, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, పోటు ప్రసాద్ మాట్లాడారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, వై.విక్రమ్, సీపీఐ జిల్లా నాయకురాలు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ఓ అపరిచితుడు

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)



పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ అపరిచితుడు లా వ్యవహరిస్తున్నారని, అతనికి డబ్బు అహంకారంతో ఊగిపోతున్నాడని ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రావణాసురుడు అని తెలుసు పార్టీలో ఎందుకు వచ్చారో..? ముఖ్యమంత్రి కేసీఆర్ తో కూర్చొని భోజనం చేసినప్పుడు రావణాసురుడు కనిపించలేదా..? ముఖ్యమంత్రితో కలిసి హెలికాప్టర్లో తిరిగినప్పుడు రావణాసురుడు అని తెలవలేదా...? అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ రావు దుయ్యబట్టారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీ ఇచ్చి కౌంటర్ కు మంగళవారం సాయంత్రం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఎంత మంది మీ అనుచరులను గెలిపించుకున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులను అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వని చెప్పటం రాజకీయ అహంకారానికి నిదర్శనం అన్నారు. ఖమ్మం ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా సమస్యలపై పార్లమెంట్ లో ఏమి చర్చించారో చెప్పాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు చాలా విజ్ఞావంతులు, ఆదర్శవంతులని వారు మీరు చేసే కుట్రలను అని గమనిస్తున్నారని తెలిపారు. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజలను ఓడించిన ఘనత మీది కాదా అని ప్రశ్నించారు. వైరా నియోజకవర్గంలో మదన్ లాల్, పాలేరులో తుమ్మల నాగేశ్వరరావు ను ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేశారో ప్రజలకు తెలుసు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులోటి శ్రీనివాస్ రెడ్డిని నమ్ముకొని పార్టీని వీడితే కుక్క తోక పట్టుకొని గోదావరి ఈదుతా అన్నట్లు ఉంటుందని విమర్శించారు. ఇప్పటికైనా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గూటికి వెళ్లిన నాయకులు తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు.

**ఆర్థిక ఉన్మాదుడు పొంగులేటి:- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆర్థిక ఉన్మాదుడు ఎవరంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. తన డబ్బు అహంకారంతో ఏదైనా చేయొచ్చని అనుకోవడం అవివేకం అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బజాజ్ చేతక్ పై తిరిగేవాడని ఇప్పుడు జాతీయ పార్టీలను విమర్శించే స్థాయికి వచ్చాడా విమర్శించారు. రాజకీయాల్లో కష్టపడి కార్యకర్తల సహకారంతో ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిడిపి పార్టీకి సరైన ఆదరణ లేకపోవడంతో ప్రజల సూచనల ప్రకారం బీఆర్ఎస్ పార్టీ లోకి రావడం జరిగిందని, పార్టీ మారినా కూడా పార్టీ నాయకులను విమర్శించలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలో అభ్యర్థులను నిలబెట్టారు కానీ, జనరల్ స్థానాలు ఎందుకు నిలబెట్టలేదని ప్రశ్నించారు. ఇలాంటి నాయకుడిని జాతీయ పార్టీలు ఎలా తీసుకుంటున్నారని తనకి అర్థం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తాకిడికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ జీవితం కు శుభం కార్డు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్, నగర పాలక సంస్థ చైర్మన్ నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్. కార్పొరేటర్ కమర్తపు మురళి, దోకుపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘనంగా నివాళ్లు



**ఖమ్మం, ఏప్రిల్ 11 (విజయం న్యూస్)**

మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, నామా నాగేశ్వరరావు, జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, జిల్లా రైతు బంధు సమితి చైర్మన్ నల్లమల్ల వెంకటేశ్వర రావు,



అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా బిసి సంక్షేమ అధికారి జ్యోతి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహనీయుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వారు అన్నారు. అనంతరం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. సామాజిక విప్లవకారుడని, ఆయన దేనికోసం కృషి చేశారో, ఆ కృషిని ముందుకు తీసుకెళ్లడానికి కార్యోన్ముఖులు కావాలన్నారు. సమకాలీన పరిస్థితుల కనుగుణంగా జరుగుతున్న దానికి, వారు చేసిన దానికి పోల్చుకోవాలన్నారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను జరుపుతుందని, వారు ఇచ్చిన స్ఫూర్తిని గుర్తుచేసుకొని పది మందికి మంచి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతి బా పూలే ఫిలాసఫీ అర్థం చేసుకుంటే, మనం ఏ పద్ధతిలో వెళ్ళాలో అర్థం అవుతుందన్నారు. చదువుకుంటే జ్ఞానం వస్తుందని, జ్ఞానం వస్తే జీవనంలో పురోగతి వస్తుందని, చదువు ముఖ్యమని ఆయన అన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చదువుతోనే గొప్ప వ్యక్తి అయ్యారన్నారు. కులం శాపం కావద్దని, అణచివేతకు, సామాజిక వెనకబాటుకు వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం అనేక మంది పోరాటాలు చేశారన్నారు. వ్యక్తి, కులం కాదు ఆలోచన విధానం గొప్పదని ఆయన తెలిపారు. అవకాశం అందిపుచ్చుకుని, ఎక్కడైతే, ఏ సామాజిక వర్గం నుండి వచ్చామో వారికి న్యాయం చేయాలన్నారు. చదువుకుంటే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందన్నారు. కులం పట్ల అభిమానం ఉండొచ్చు కానీ దురభిమానం వుండొద్దన్నారు. అందరూ బాగుండాలని, ఇది ప్రతిఒక్కరూ గ్రహించాలని ఎమ్మెల్సీ అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, కులాలను తక్కువ చేయొద్దని, గొప్పగా మాట్లాడుకోవాలని అన్నారు. మహిళలు విద్యావంతులైతే



కుటుంబం, సమాజం బాగుంటాయని ఆమె తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న కళ్యాణలక్ష్మి/శాదిముబారక్ పథకం తో బాల్య వివాహాలు తగ్గాయన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్ మాట్లాడుతూ, అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపించాజేశారని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, ఉత్సవ సభా నిర్వహణ కమిటీ కన్వీనర్లు పింది ప్రోలు రామమూర్తి, మేకల సుగుణారావు, కత్తి నెహ్రూ గౌడ్, బత్తిని మధు గౌడ్, డా. కెవి. కృష్ణారావు, బొమ్మ రాజేశ్వర రావు, చిలకల వెంకట నర్సయ్య, పెరుగు వెంకటరమణ, వల్లెపు సోమరాజు, జక్కుల వెంకట రమణ, దుంపటి నగేష్, మదూరి సైదారావు, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్

**(ఖమ్మం-విజయం న్యూస్)**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నుండి సస్పెన్షన్ అయిన మరునాడే ఖమ్మం జిల్లాలో రాజీనామాల పర్వం మొదలైంది. దానిలో భాగంగా పొంగులేటి వర్గం నాయకులు మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తడిగుడ్డతో గొంతు కోసినట్లుగా, నమ్మకద్రోహంతో బిఆర్ఎస్ పార్టీ పొంగులేటి శ్రీనన్నను ఉపయోగించుకున్నన్ని రోజులు ఉపయోగించుకుని, ఆయన ద్వారా రాజకీయ లబ్ధి పొంది సస్పెండ్ చేసిందని అన్నారు. అలాంటి వ్యక్తిని అవమానించినందుకు గాను, బాధాకరంగాఉన్నదని, ఆయన వెంట నడవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల ముందు దోషి గా నిలబెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్రంలో కెసిఆర్ పెట్టిన దళిత బంధు, నిరుద్యోగ భృతి,డబుల్ బెడ్ రూమ్ ఎక్కడ అమలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు చెత్తబుట్టలో చేరాయని విమర్శించారు. ఆయనతోపాటు మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల



మల్లికార్జునరావు, మాజీ ఉప సర్పంచ్ ధరావతులాలు, మాజీ వార్డ్ మెంబర్లు బండి ఉపేందర్, ప్రస్తుత వార్డు మెంబర్ బానోతు లక్ష్మ నాయక్ చల్ల మల్లయ్య, చింతల పెద్ద వెంకయ్య, బాదావత్ నాగరాజు, రాయల నాగ శంకర్, పగిడిపల్లి రాములు, బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.



# పేపర్ లీకేజీలపై సిబిఐ విచారణ జరిపించాలి

## సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ కవిత

**తల్లాడ ఏప్రిల్ 11 (విజయం న్యూస్):**

సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గడిపల్లి కవిత మాట్లాడుతూ ఇటీవల పేపర్ లీకేజ్ అదేవిధంగా స్టూడెంట్స్ వేకెన్సీస్ సమస్యల మీద వెంటనే సిబిఐ ఎంక్వయిరీ జరిపించాలి అని ప్రభుత్వానికి మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ రాముల నాయక్,తల్లాడ మండల వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వడ్డే రామారావు, జన్నారెడ్డి నరసింహారెడ్డి,కల్లూరు మండల అధ్యక్షులు అప్పి రెడ్డి, స్టూడెంట్ లీడర్ స్వామి యాదవ్ నూనె, హరీష్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ జానీ, శివాజీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సీనియర్ పువ్వాడను పరామర్శించిన మంత్రి కేటీఆర్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

గత రెండు వారాలుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ జాతీయ నాయకులు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తండ్రి పువ్వాడ నాగేశ్వర రావుని ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి కెటిఆర్ గారిని చూసి సీనియర్ పువ్వాడ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం పువ్వాడ నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి కేటీఆర్ వైద్యులు క్షుణ్ణంగా వివరించారు. మంత్రి కేటీఆర్ వెంట గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ఉన్నారు.

# పది పరీక్షలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 11(విజయం న్యూస్):**

పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నగరంలోని మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీ వివేకానంద విద్యానికేతన్ లలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహరీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ప్రహరి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, అధికారులు తదితరులు ఉన్నారు.